## ఫాలాక్షుని డైరీ

### అదృశ్యంలో ఆంతర్యం!

సేలం కిచ్చిపాళయంకు చెందిన కుంజూరామన్ నంబియార్ అనే ఆయన కూతురు 17 ఏళ్ళ జయ అనే ఆమె వున్నట్టుండి కనబడుట లేదట. తన కూతుర్ని ముస్తఫా అనే అతను బహుశా లేవదీసుకుపోయి వుండవచ్చుని ఆ తండ్రి తన ఫిర్యాదులో పోలీసులకు చెప్పాడట

### భర్తను బెదిరిస్తున్న భార్య!

సేలం దాదగాపట్టికి చెందిన బాలసుబ్రమణ్యం అనే అతనికి రెండేళ్ళ క్రితం శాంతి అనె ఆమెతో వివాహం జరిగిందట పెళ్ళయినది లగాయితు ఆ శాంతి ఇంట్లో అశాంతి రేపి, పుట్టింటికి వెళ్ళిపోతూ వుండేదట. మగడు పోయి, బ్రతిమాలి ఆమెను తీసుకు వస్తూండేవాడట. ఒకసారి ఆమె ముట్టయి,




ఆ స్థితిలో కూడా మగడితో పోట్లాడి పుట్టింటికి వెళ్ళిపోయిందట అతనిక్కోపం వచ్చి ఆవూరెళ్ళి యీసారామెను పిలుచుకు రాలేదట నాలుగు నెలలు పోయాక తాను నెల తప్పినట్టు కనుక తనను వచ్చి తీసుకు వెళ్ళమని మధ్యవర్తితో మగడికి ఖబురెట్టిందట ఆమె గర్భానికి తాను పూచీకాదనీ, ఆమె శీలం మీద తనకెప్పుడో అనుమానం వచ్చి వూరుపంచాయితీలో చెప్పి ఆమెకూ తనకూ విడాకులిప్పించమని తాను వేడుకున్నాననీ ఆమె మగడు పోలీసులకు రిపోర్టు యిచ్చి, యీ కధంతా చెప్పి వరకట్నసంబంధంగా తాను తన భార్యను నానా బాధలూ పెడుతున్నట్టు పోలీసుకు రిపోర్టిస్తానని ఆమె తనను బెదిరిస్తోందని కూడా ఆ మగడు పోలీసులకు తెలియ జేశాట్ట. కలికాల మహత్యం య్యీ కొత్త మలుపు తిరిగిందా!

### మొలత్రాడు కోసం హత్య!

జలకంఠాపురం అనెవూరికి చెందిన 10 ఏళ్ళ శ్రీనివాసన్ అనె కుర్రాడి మొలకు వెండి మొలత్రాడు వుందట. దానికి ఆశపడి అతని చిన్నాన్న 19 ఏళ్ళ చిత్తయ్యన్ ఆ కుర్రాడిని చంపి ఆ మొలత్రాడు కాజేసి పారిపోయాడట పోలీసులు అతన్ని వెతికే సమయంలో అతనికి వున్న మూర్ఛ రోగం తిరగ బెట్టి ఆసుపత్రిలో చేర్చినా ఫలితం లేక చనిపోయాడట.

### పెనుగులాటలో ఊడిన వేలు!

మద్రాసు తిరునిత్తివూరుకు చెందిన 40 ఏళ్ళ శాంతి అనె ఆవిడ సాయంత్రం ఆరుముప్పావుకు బజార్నుంచి కూరలు తెస్తుండగా మధ్య మార్గంలో వో ఆగంతకుడు ఓ కారు దిగి ఠక్కునామె మెడలోని మంగళసూత్రం బంగారు గొలుసు తెంపుకు పోవడానికి ప్రయత్నించే సరికామె అతని చేయి పట్టుకుని, పెనుగులాడి, కుడిచై ఉంగరం వేలు కొరికిందట. అతడు పెనుగులాడి పారిపోవడంలో ఆమె నోట్లో ఆవేలు వుండిపోయిందట–

### వధూవరులకు డి. ఎస్. పి. ఆశీర్వాదం!

సేలం అణ్ణానగరుకు చెందిన సికిందర్ అనే అతని కూతురు 19 ఏళ్ళ దిల్‌షాద్ ఎదురింటి బాబు అనే ఒకతన్ని ప్రేమించి, ప్రేమింప జేసుకుని, అలా రహస్య ప్రేమాయణంలో వో నాలుగేళ్ళు గడిపిందట. ఈ విషయం తెలిసిన తలిదండ్రుల నస భరించలేక ఆ బాబుతో తన బాబుకు తెలియకుండా పారిపోయి, ఉళుందూర్ పేటలోని వో గుడిలో పెళ్ళి చేసుకున్నదట. ఆనక యిద్దరూ సేలం వచ్చి డిప్యూటీ సూపరింటిండెంట్ ఆఫ్ పోలీసును కలసి, తమ కథ చెప్పి శరణు కోరారట. ఆయన ఇరు పక్షాల తలిదండ్రులనూ పిలచి సమాధాన పరచి, దంపతులను తా నాశీర్వదించి, వారిచేతా అంత పనీ చేయించారట!

### ఆట సామాను కొట్టు తెచ్చిన అదృష్టం!

అమెరికాలో జూలీ అనే వో గర్భిణీ స్త్రీ వో ఆటసామానుల షాపుకు వెళితే అక్కడా షాపు మేనేజరు ఆమె వో బ్యాస్కెట్ బాల్ దొంగిలించి గర్భం వున్నట్టు పెట్టుకున్నదని నేరం ఆరోపించి, ఆరుగురు మగాళ్ళ ఎదుట తనపై బట్టలు విప్పించి మరీ తనిఖీ చేయించి, వో గంట సేపుంచి వదిలాడట. బయటికి వచ్చిన ఆ జూలీ ఆ షాపు వోనరు మీద 60 వేల డాలర్ల పర్నువు నష్టం దావా వేసి కేసు గెలిచిందట– భళి భళి! □

## వానప్రస్థం

వృద్ధాశ్రమ నిర్మాణాలు సమాధానం కాదని నాకూ అనిపిస్తోంది అందుకేనేమో మనవాళ్ళు వృద్ధాశ్రమాలను నెల కొల్పకుండా ప్రతివారికీ ఆశ్రమ ధర్మాలనునిర్దేశించింది"

"ఆశ్రమధర్మాలా? అవేమిటి?"

"బ్రహ్మచర్య, గార్హస్థ, వానప్రస్థ, సన్యాసాశ్రమాలు తెల్సో తెలియకో మొదటి రెండు ధర్మాలను ఏదో విధంగా అందరూ అనుసరిస్తున్నారు. కానీ మిగతా రెండు ఆశ్రమాలను పట్టించుకొనే వారే లేరు కాషాయ గుడ్డలు కట్టి, ముక్కు మూసుకు కూర్చోటం, ముష్టెత్తు కోటం సన్యాశ్రమ లక్షణం కాదు. మనోవాక్కాయ కర్మల ద్వారా యింద్రియాలను జయించాలి అరిషడ్వర్గాలైన కామక్రోధ లోభ మోహ మద మాత్సర్యాలను అదుపులో వుంచు కోవాలి మహామహులకు సైతం సులభ సాధ్యం కాదిది అంచేతనే గృహస్థాశ్రమానికి, సన్యాసాశ్రమానికి మధ్య వాన ప్రస్థాశ్రమాన్ని పెట్టేరు పెద్దలు యీ దశలో, తన వాళ్ల మధ్య వుంటూనే కాస్త కాస్తగా భవ బంధపు సంకెళ్లను తెంచు కోవాలి కోరికల్ని, అరిషడ్వార్గాలని అదుపులో పెట్టే ప్రయత్నం చేయాలి యీ స్ఫురణ లేకనే జీవితంలో నుంచి రిటైర్ కావల్సిన తరుణంలో, వృద్ధులు తమ పిల్లలతో అధికారం కోసం పోటీ పడుతున్నారు సర్దుకు పోవాల్సిన తరుణంలో స్పర్ధకు దిగుతున్నారు. వృద్ధాశ్రమాలకు వచ్చి వొంటరితనంతో, ఆత్మీయత లభ్యంకాక బాధ పడుతున్నారు.

"అయితే యింతకీ మీరనే దేమిటి?'

"నేను చెప్పను మీరు నిదానంగా ఆలోచించి తెల్సుకోండి కానీ నేను వోడిపోయాను. నా కొడుకులు, కోడళ్లే గెలిచారు.

"కొడుకులు, కోడళ్ళు వున్నారా మీకు?"

'చాలా మంది వున్నారు. ఆ మధ్య పత్రికల్లో వృద్ధాశ్రమాలను గురించిన వ్యాసాన్ని చదివేను వాటి ఆవశ్యకతను గురించి వాళ్లకు లెక్చర్ యిచ్చాను తన వాళ్లతో సర్దుకు పోవటం వృద్ధుల సమస్యలకు పరిష్కారం కాని వృద్ధాశ్రమాలు కావని వారు వాదించారు 'అనుభవం కోసం యిక్కడికొచ్చి చేరెను ఆరు నెలల్లో నా వాదనలోని తప్పుల్ని గ్రహించాను మన ప్రాచీనులకి దివ్య దృష్టి వుందని తెల్సుకొన్నాను అంచేత వాన ప్రస్థాశ్రమ ధర్మ నిర్వహణకు నా వాళ్ల మధ్యకు మళ్లీ వెళుతున్నాను. మీ కోరికను కాదంటున్నందుకు మన్నించండి బంధాల్ని తెంచుకోవాల్సిన తరుణంలో కొత్త బంధాలను తగిలించుకో లేను'

. హుందాగా నడిచి వెళుతున్న అతడిని అలాగే చూస్తూ ఆలోచనలో పడింది సావిత్రమ్మ □